సమస్యలపై మోదీ స్పష్టత ఇవ్వాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా నెల కొన్న వివిధ రకాలపై ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని పీసీసీ వర్కిం గ్ ప్రెసిడెంటు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన మోదా రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ఎనిమిదిన్నరేళ్లుగా కేంద్రం పరిష్కరించాల్సిన అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి యుపిఏ కల్పించిన ఏపీకి ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ రైల్వేజోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, కడపలో ఉక్కు పరిశ్రమ మరికొన్ని హామీలు ఇంత వరకు నెరవేరలేదన్నారు. వీటిని నెరవేర్చుకోవాల్సిన బాధ్యత గల అప్పటి టీడీపీ, ప్రస్తుత వైసీపీలు రెండు దొందూదొందేగా మిగిలాయన్నారు. వీటిపై మోదీ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు తాము కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై ఇంత వరకు ప్రభుత్వం స్పందించలేదన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ ప్రమాదాల వల్ల అనేక మంది మరణించారన్నారు. వీరందరికి న్యాయపరమైన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, రామకృష్ణ, చెన్నకేశవ, బద్రి, రాఘవయ్య, సత్తార్ పాల్గొన్నారు.

అక్రమ చేపల వేటను అరికట్టాలి : టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సోమశిల బ్యాక్ వాటర్ నందు ప్రభుత్వం నిషేధించిన అలివి వలలతో జరుగుతున్న అక్రమ చేపల వేటను, ఫిష్ మాఫియా ఆగడాలను అరికట్టాలని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని బద్వేలు పరిధి గట్టుపల్లె, బ్రాహ్మణ పల్లె, రాజుపాలెం, అట్లూరు మండ లంలోని మల్లినేపట్నం, ముత్తుకూరు, గొల్లపల్లె, ఆకుతోటపల్లె, నందలూ రు మండలాలలో ఫిష్ మాఫియా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నైపుణ్యం గల సముద్రపు వేటగాళ్లను 100లాది మందిని తీసుకొచ్చి అటవీ శాఖ పరిధిలో యధేచ్ఛగా గుడిసెలు వేసుకొని... ప్రభుత్వం నిషేధించిన దాదాపు 100 నుంచి 150 అలివి వలలతో అక్రమ చేపల వేట కొనసాగిస్తూ కోట్లాది రూపాయల మత్స్య సంపదను కడప, బద్వేలు కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని చిన్న పిల్ల సైజు నుంచి పెద్ద చేప వరకు అలివి వలకు చిక్కడం వల్ల మత్స్య సంపదతో పాటు వేటను నమ్ముకొని జీవించే పెన్నానది పరిసర ప్రాంతాల్లోని సొసైటీలు, లైసెన్స్ లు కలిగిన బెస్తలు జీవన వృత్తిని కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని వెంటనే మత్స్య శాఖ అధికారులు, జిల్లా అధికారులు స్పందించి బద్వేలు, అట్లూరులలో దాడులు జరిపి అలివి వలలను సీజ్ చేయడం తో పాటు ఫిష్ మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోని మత్స్య సంపదతో పాటు బెస్తల జీవన హక్కులను కాపాడాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు రూరల్: జమ్మల మడుగు మండల గండికోట వద్ద జరిగిన ప్రమాద బాధిత కుటుంబాన్ని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట పెద్దకోన మలుపు దగ్గర ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జమ్మలమడుగు వైపుగా వెళ్తున్నా ఇన్నోవా కారు ఆటోను ఢీకొంది. ఇన్నోవా కారు డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంగా ఆటోను ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ బి. తిమ్మయ్య 35 సం.అక్కడి అక్కడే మృతి చెందారు.సోమవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సి.భూపేష్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్ని విధాల న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జమ్మల మడుగు శాసన సభ్యులు డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి జమ్మలమడుగు మున్సిపాలిటీ కోట విధి సచివాల యం పరిధిలోని 16వ వార్డులో పర్యటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లని, పేద బడుగుబాలహీన వర్గాల ప్రజల ఇంటి ముందుకే సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శివమ్మ ,వైస్ చైర్మన్ సింగరయ్య ,పట్టణ వైసీపీ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర రెడ్డి,చేనేత పరిష్కార కమిటీ మాజీ సభ్యులు చంద్రమౌళి ,ఆంధ్ర ప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ చైర్ పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి కాన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వనం బావి వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాసం రెండో సోమవారం పురస్కరించుకుని వైసీపీ కడప పార్లమెంటు సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ఇక్కడి శివాలయం పునర్ నిర్మాణంలో ఉంది. ఇక్కడే వెలసిన కాశినాయన ఆలయంలో భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లో కూడా రాకుండా చూడాలని భక్తులు దేవుడిని వేడుకున్నారు.

పెండింగ్ వేతనాలను తక్షణమే ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వచ్ఛభారత్ లోని క్లాప్ మిత్రలకు 9 నేలలుగా వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎట్లా బ్రతకాలని పాలక ప్రభుత్వాలు ఆలోచించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, స్వచ్ఛ భారత్ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు కేసి.బాదుల్లా, అధ్యక్ష, కార్యదర్శి వెంకసుబ్బయ్య, హనుమంతులు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ప్లేట్లు చేతపట్టుకుని విన్నూత్న నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛభారత్ లోని క్లాత్ మిత్ర కార్మికులకు ఇచ్చే నామ మాత్రం వేతనాలు 9 నెలలుగా ఎప్పుడు వస్తాయాని ఎదురు చూస్తున్నారన్నాడరని రోజువారి ఖర్చులకు పిల్లల చదువులకు, ఆసుపత్రులకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి క్లాప్ మిత్రులకు వేతనాలు చెల్లించాలన్న పంచాయతీరాజ్ అధికారుల ఆదేశాలను సర్పంచ్‌లు ఇవ్వకుండానే పనులు చాలించుకోండి అని చెప్పుతున్నారన్నారు. నెలలు గడిచిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 680 ప్రకారం వేతనాలు 6,000 రూ. నుంచి 10,000 రూ పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ పరికరాలు బ్లౌజులు మాస్కులు సరఫరా చేసి రిక్షాల రిపేర్లకు పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు మున్సిపల్ కార్మికుల మాదిరే చెల్లించాలని సామాజిక భద్రతా చట్టంలో భాగంగా పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం స్పందనలోని డిఆర్‌ఓకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయుడు, మద్దిలేటి నాయకులు హుస్సేన్, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు, ఇమ్మానాయులు, సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులు ఆంజనేయులు, లక్ష్మయ్య, సుగుణమ్మ, యోహాన్ నాయకులు ప్రతాప్, చంద్రబాబు, కొండయ్య, పుల్లయ్య, రెడ్డప్పరెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని అప్పనంగా పంచొద్దు

డిఆర్‌ఓకు ఆర్‌సీపీ వినతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరానికి అతి సమీపంలోని ఇర్కాన్ సర్కిల్ పక్కనున్న పాత టోల్గేట్ కి దగ్గరగా ఉన్న 35 సెంట్లు జల వనరుల శాఖకు చెందిన ప్రభుత్వ భూమిలో పేదలు ఉపాధి కోసం చిన్న చిన్న హెూటల్లు, బంకులు పెట్టుకొని 20, 30 మంది జీవిస్తున్న వాటిని ప్రభుత్వ స్థలంలో ఉన్నారని చెప్పి ఏకపక్షంగా గత రెండు నెలలు కింద కూల్చినారు. అదే స్థలాన్ని ఇప్పుడు జిల్లాకు సంబంధించిన ప్రముఖ ప్రజా ప్రతి నిధికి అప్పనంగా కట్టబెట్టడానికి ఇరిగేషన్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శి స్తున్నారని డిఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు బతుకుతా ఉంటే చూడలేని అధికారులు, ఇలా కోటీశ్వరుడైన ప్రజాప్రతినిధికి ఆ స్థలాన్ని 35 సంవత్సరాల లీజుకి ఇవ్వాలను కోవడం న్యాయం కాదన్నారు. సుమారుగా 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని 35 సంవత్సరాలకు ఇచ్చిన తర్వాత తిరిగి అది స్వాధీనం చేసుకోవడం సాధ్యమేనా! అని ప్రశ్నించారు. తక్షణమే లీజుకిచ్చే కార్యక్రమాన్ని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి సి.శేఖర్, నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, కాసిం, రమేష్, రవి, ప్రతాప్ రెడ్డి, ముని రెడ్డి పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కార్తీక పౌర్ణమి సంధర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పట్టణం లోని మైదుకూరు రోడ్డు లోని 2టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లి గుడి వద్ద అన్నదానం నిర్వ హించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే విశయంతో తాను ముందుంటానని, కార్తీక పౌర్ణమి సంధర్భంగా అన్నదానం చేయడం తనకెంతో ఆనందదాయకంగా ఉందన్నారు. పెద్దమ్మ తల్లి చల్లని దీవెనలు మన అందరికి ఉండాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు, పేదలు అధికంగా పాల్గొన్నారు.

యర్రగుంట్లలో దొంగలు పడ్డారు..!

ఎనిమిది తులాల బంగారు చోరీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వేంపల్లి రోడ్డు ఆసనం వీధిలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేశారు. రాఘవరెడ్డి అనే వ్యక్తి ఇంటిలో 8తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అక్కడికి సమీపంలోని మరో ఇంటిలో చోరీకి యత్నించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ మంజునాధరెడ్డి, ఎస్ఐ వెంకటకృష్ణయ్య ఘటనా స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం రంగంలోకి దింపా రు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోకలి బండతో భార్యను కొట్టి చంపిన భర్త

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని హసనాపురం కస్బా చెందిన ఎస్. ఫాతిమా (37) అనే మహిళను సోమ వారం సాయంత్రం ఆమె భర్త ఎస్ ఖదీర్ భాష అనుమానంతో భార్య తలపై రోకలిబండతో తలపై కొట్టి చంపినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఫాతిమా పప్పి రెడ్డిగారిపల్లిలో అంగన్వాడి టీచర్ గా పని చేస్తుందని ఆమె భర్త ఆటో డ్రైవర్ వీరికి 11 సంవత్సరాల క్రితం లక్కరెడ్డిపల్లిలో ఫాతిమాను వివాహం చేసుకున్నాడు వీరికి కొడుకు. కుమార్తె పిల్లలు ఉన్నారు. సోమవారం సాయంత్రం కదీర్‌బాషా రాయచోటి నుంచి ఇంటి కి చేరుకొని భార్యపై అనుమానంతో రోకలిబండతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన ప్రతిమాను చికిత్స నిమిత్తమై 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్ చెప్పినట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలానికి లక్కరెడ్డి పల్లి సీఐ వరప్రసాద్ ఎస్ఐ కొండారెడ్డి సిబ్బందితో వెళ్లి సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

శివాలయాలకు దీపకాంతుల శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు అన్ని శైవక్షేత్రాలకు కార్తీకశోభ సంతరించుకుంది. ఈ దఫా ఎలాంటి కరోనా నిబంధనలు లేకపోవడంతో భక్తులు కూడా కార్తీకసోమవారాలల్లో శివుడికి నైవేద్యం, అభిషేకాలు చేయించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపధ్యంలో పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వరాలయం, మండలంలోని కనంపల్లె సమీపంలో వెలసిన శ్రీసిద్ధలింగేశ్వరాలయం, అలాగే పంచలింగాలకోన, గుండాలకోన, అదే విధంగా వేముల మండలంలోని నల్లచెరువుపల్లె సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవక్షేత్రం, వేంపల్లె పంచాయతీ పరిధిలోని గవి మల్లేశ్వారాలయం, తొండూరు మండలంలోని దేవరకోన, కన్యకచెలిమి, లింగాల మండలం పార్నపల్లె సమీపంలో వెలసిన కోనమల్లేశ్వరాలయం, సింహాద్రిపురం మండలం రావులకొలను సమీపంలోని భానుకోట ఆలయాలు సోమవారం దీపకాంతులో దేదీప్యమానంగా ప్రకాశించాయి. కార్తీకమాసంలో దీపాలకు ప్రత్యేకత ఉంది. కార్తీకమాసం పూర్తయ్యే వరకు సూర్యోదయా నికి ముందు సూర్యాస్తమయం తర్వాత అటు గుళ్లు, గోపురాలు ఇటు ఇళ్ల ముంగిట దీపాలు వెలిగించడం ఆనవాయితీ. దీపాలు వెలిగించడం శాస్త్రీయంగా శుభపరిణామని తెలుస్తోంది. శరదృతువు రావడంతో మబ్బులు ఎక్కువగా ఉంటాయి. ఇదే సీజనులో గాలిలో తేమశాతం ఎక్కువగా ఉండటం వల్ల దోమలు, కీటకాలు వాటికి అనుకూలంగా మార్చుకుంటాయని పెద్దలు చెబుతున్నారు. ఒక్కో దీపం ఎన్నో జీవరాసులను నాశనం చేస్తుందనే ప్రచారం ఉంది. ఇలాంటి స్థితిలో దీపాలు వెలిగించడం కూడా ఆరోగ్యప్రదాయని భక్తులు చెబుతారు. కాగా సాంకేతిక పరిజ్ఞానం అరుదెంచినా ప్రాచీన కాలం నుంచి నేటి నవీన యుగం వరకు దీపాలు వెలిగించేందుకు మట్టి ప్రమిదలనే ఉపయోగించడం సంప్రదాయ గొప్పతనానికి అద్దంపడుతోంది. మొత్తంమీద రెండో సోమవారం రోజున భక్తుల కోలాహంతో శివాలయాలు దీపకాంతులతో ప్రకాశించాయి.

సలహాదారులా..స్వాహాదారులా?

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసీరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నియమించింది సలహాదారులనా? లేక స్వాహాదారులా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.ఎన్. తులసీరెడ్డి ఘాటుగా ప్రశ్నించారు. సోమవారం ఆయన ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్.తులసీరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దాదాపు 50మందిని సలహాదారులుగా నియమించిందని, ఒక్కొక్కరికి నెలకు రూ.4లక్షల నుండి రూ.6లక్షల దాకా ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేస్తోందని అన్నారు. గత మూడు న్నర సంవత్సరాల కాలంలో రూ.83కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉండగా సలహాలు స్వీకరించ కుండా రాజకీయ పునరావాసం కోసం ఎడాపెడా సలహాదారులను నియమించి ప్రజలను పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుర్వినియోగం చేయడం భావ్యమా అని ప్రశ్నించారు. అదేవిధంగా వైకాపా ఎన్నికల మేనిఫెస్టోలో దశలవారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని పేర్కొందని, కానీ ఆచరణలో మద్యపాన నిషాగా తయారయిందని అన్నారు. జగనన్నా తాగండి-ఊగండి పథకంగా మారిందని అన్నారు. మద్యం ఆదాయాలు గతంలో కంటే భారీగా పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువయ్యాయని అని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్స్‌గ్రేషియా ఇచ్చి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈనెల 11వ తేదిన రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రత్యేక హెూదా, బుందేల్‌ఖండ్ తరహాలో రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధికి ప్యాకేజీ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, వాల్తేరు డివిజన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్, విశాఖ మెట్రోరైల్, విజయవాడ మెట్రోరైల్, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ నజీర్ అహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, లాజం, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానం కార్తీక దీపోత్సవం

ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పాలకమండలి- కన్నుల పండువలా ఆదిదంపతుల కల్యాణం -కనువిందు చేసిన జ్వాలాతోరణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం ఎర్రగుంట్ల ప్రాంతంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. కార్తీకశుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమ పేరుతో కార్తీకమాసంలో పున్నమితిథి రోజున ఈ పౌర్ణమి వేడుకలు జరగడం అనాదిగా సాంప్రదాయబద్ధంగా వస్తోంది. కార్తీకమాసం శివుడు, మహావిష్ణువులకు ప్రీతికరమైన నెల కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ఈ మాసంలో వారిరువురు తమ భక్తులకు శుభ అనుగ్రహాలు ప్రసాదిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజునే శ్రీహరి మత్స్య రూపంలో అవత రించారని ప్రతీతి. నాడు సాయంకాలం దీపాలను వెలిగించి దీపదర్శనం చేసుకోవ డం నాటి నుండి నేటి వరకు ఆచరిస్తున్న సాంప్రదాయం. అలాగే జ్వాలాతోరణ దర్శ నంతో ఈ భూమిపై ఉండే సర్వప్రాణుల పాపాలు హరించబడి సద్గతి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక కడప రోడ్డులోని మహేశ్వర నగర్‌లో కొలువుదీరిన శ్రీ ఉమా మహేశ్వరుడి కల్యాణం రంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం జరిగిన జ్వాలా తోరణం కార్యక్రమం భక్తులను కనువిందు చేసింది. ఆలయ ధర్మకర్త, వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి సారధ్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు, అలంకరణ చేశారు. పూజాది కార్యక్రమాలకు అవసరమైన పుష్పాలను ప్రత్యేకంగా బెంగుళూరు నుండి తెప్పించారు. ఆదిదంపతుల కల్యాణాన్ని స్థానికులైన సీతారామిరెడ్డి, రుద్రమదేవి దంపతులు గావించారు. పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అయ్యలూరు కిరణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులకు ప్రత్యేకంగా తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచించారు. సోమవారం ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారికి మోటార్ వాహన చట్టం మేరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. హెల్మెట్ ధరించి బైక్ లపై ప్రయాణించడం వల్ల ప్రమాదాలలోని మరణాలను తప్పించవచ్చన్నారు. టూ వీలర్ ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవా లని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖా ముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

గాజులపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గాజుల పేట, కోమటి పేట, రెడ్డిగారిపల్లె గ్రామాలో సోమవారం గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గ్రామాలల్లో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నా యా లేదా అన్న అంశాన్ని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా విచ్చేసిన అవినాష్‌రెడ్డికి వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సమస్యకు పరిష్కారం అందిస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-మైదుకూరు : మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె గ్రామానికి చెందిన విద్యార్థి గొడ్లవీటి భాస్కర్ జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. కడప వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్‌లో భాస్కర్ 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల వైజాగ్‌లో జరిగిన రాష్ట్ర పోటీల్లో భాస్కర్ పాల్గొని ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ నెల 8న గోవాలో నిర్వహించే జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నాడు. భాస్కర్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

ఘనంగా దస్తగిరిస్వామి పండుగ

విశాలాంధ్ర-చాపాడు : మండలంలోని ఖాదర్పల్లెలో సోమవారం దస్తగిరి స్వామి పండుగను గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏడాది దస్తగిరి స్వామి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. దస్తగిరి స్వామి దర్గా వద్ద ప్రత్యేక అలంకరణ చేసి, జెండా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో అధికంగా ముస్లిం సోదరులుండటంతో దస్తగిరి స్వామి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పండుగ నిర్వహణకు గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వైభవంగా నిర్వహించారు.

తెలంగాణ ఎడ్లకు ప్రధమ బహుమతి

విశాలాంధ్ర-మైదుకూరు : మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయపల్లెలో అవధూత కొండయ్య స్వామి జన్మ దిన వేడుకల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో తెలంగాణకు చెందిన ఎడ్లకు మొదటి బహుమతి లభించింది. జాక్పాట్ విభాగంలో నిర్వహిం చిన పోటీలో మన రాష్ట్రంలోని గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లా లతోపాటు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆరు జతల ఎడ్లు పాల్గొన్నాయి. నిర్ణీత గడువులో రంగారెడ్డి జిల్లా నావరులకు చెం దిన ఎల్లాల ప్రసన్న రెడ్డికి చెందిన ఎడ్లు 1612 అడుగులు బండను లాగి ప్రథమ బహుమతి కింద రూ.3లక్షలు నగదును బహుమతిగా పొందారు. ప్రొద్దుటూరు మండలం చౌటుప ల్లెకు చెందిన మారల చంద్ర ఓబుళరెడ్డి ఎడ్లు 1440 అడుగులు లాగి రెండో స్థానంలో నిల వగా రూ.2లక్షలు నగదును అందజేశారు.

పందులను ఊరిబయటికి తరలించండి



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న పందులను ఊరి బయటికి తరలించే విధంగా మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పందులను జంగంరాజు పల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 1014 నందు విస్తీర్ణం 1.50ఎకరముల భూమిని కేటాయించడం జరిగిందని ఎంపీపీ వీరనారాయ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ క్రింద స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో పందులు అధికసంఖ్యలో ఉండటం వలన ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురౌతున్నారని స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కింద పందుల పెంపకంపై స్థలం కేటాయించడం జరిగిందన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన పందుల యాజమాన్యాన్ని పిలిపించి పందులను ఊరిబయటికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన గడుపు లోపల ఊరిబయటికి తరలించాలని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి ప్రజాప్రతినిధులు స్థానిక సర్పంచ్‌లు అందరి సహాయసహకారాల తోనే తరలించడం జరిగిందన్నారు. వారంలోపు సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిసరాలలో తిరిగే పందులను పట్టుకువెళ్లి కేటాయించిన స్థలంలోనే పెంపకం చేసుకోవాలని, అలా కాదని గ్రామాలపై వదిలితే ఇకపై ఎటువంటి నోటీస్‌లు లేకుండా పందులను పంచాయతీ అధికారులే పట్టి బయటికి తరలిస్తామని వారు తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



గడప వద్దకే సంక్షేమ పథకాలు :డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకొని భారత దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయనికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. సోమవారం నగరంలోని 14 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.బాబు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సచివాలయం-1 పరిధిలోని ప్రకాష్ నగర్, ఎన్టీఆర్ నగర్, చంద్ర మౌళి నగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకు రాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్ర మంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు, అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, నాయకురాళ్ళు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలపై తక్షణం స్పందించండి: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం స్పందన కార్యక్రమమును కడప నగర పాలక స్పందనహాల నందు జరిపారు. అందులో భాగం గా నేడు 45 అర్జీలు వచ్చినవి. వచ్చిన అర్జీలు అన్నిటినీ కూడా వాటికి కేటాయించిన సమయంలో వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందన కార్యక్రమం నందు వచ్చిన అర్జీలు పూర్తి పరిష్కరణ చేసే విధంగా ప్రణాళిక చూసుకోవాలని అనంతరం ఆ యొక్క అర్జీలు పరిష్కరించవలసని ఇందులో ఎటువంటి జాప్యం ఉండరాదని సంబంధిత శాఖధిపతులు మరియు నగరపాలక సిబ్బంది వారికి ఆదేశాల జారీ చేశారు.

రాష్ట్ర స్థాయి మహిళా బధిరుల ప్రెసిడెంట్‌గా ధరణికుమారి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రస్థాయి మహిళ బధిరుల ఎన్నికలు ఈ నెల 6వ తేదీన ఎన్నికలు విజయవాడలో నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన ఎన్నికలలో కడప జిల్లాకు చెందిన ఎన్.ధరణి కుమారి(కడప) రాష్ట్రస్థాయి ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం జరిగింది. జనరల్ సెక్రటరీగా సీహెచ్ అరుణ కుమారి విశాఖపట్నంను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి బధిరుల సంఘాల యువతులందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ధరణి కుమారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తనను ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తప్పకుండా రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి బధిరు మహిళల యొక్క సమస్యలను తీర్చడం కోసం ప్రయత్నిస్తానని తెలియజేశారు.

పశువుల ఆసుపత్రి వెంటనే నిర్మించాలి

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం నందు పశువుల ఆసుపత్రి లేకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతనంగా పశువుల ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల సీపీఐ కార్యదర్శి మనోహర్‌బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ శోభన్‌బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కొండాపురంలోని ఆసుపత్రి గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైందని అన్నారు. ఇప్పటికే నీటిలో మునిగి దాదాపు 4సంవత్సరాలు కావస్తున్న నేటికి నూతనంగా ఆసుపత్రి నిర్మించలేదని దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారని వారు పేర్కొన్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి పశువుల ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుదర్శన్ రెడ్డి, రామనాథ్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్నానదిలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర-కొండాపురం: అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం వంగనూరు గ్రామం వద్ద గల పెన్నానదికి అటువైపు గల కొండాపురం మండలంలోని టి.కోడూరు గ్రామానికి వెల్లే మార్గంలో పెన్నానది దాటి వెల్లే క్రమంలో టి.కోడూరు గ్రామానికి చెందిన రామాంజనేయుల రెడ్డి(42)నీటిలో గల్లంతు అయ్యాడు. సంఘటనా స్థలాన్ని తాడిపత్రి రూరల్ సీఐ చిన్న పెద్దయ్య, ఎస్ఐ మహమ్మద్ గౌస్, తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ రవికుమార్, ఫైర్ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు.

డిజిటల్ లైబ్రరీ శంకుస్థాపన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో 16 లక్షల వ్యయంతో డిజిటల్ లైబ్రరీకి ఎమ్మెల్సీ డి.సి. గోవింద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, మండల జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, రంగ సముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కళ్యాణ్ చక్రవర్తి, రాజీవ్ బాషా, సర్పంచ్ యనమల సుధాకర్ సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

కేంద్ర మంత్రి నారాయణ స్వామి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి..!: జేసీ సి.ఎం. సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మంగళవారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఏ. నారాయణ స్వామి.. జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని.. జేసీ సి.ఎం. సాయికాంత్ వర్మ సంబందిత అధికారులను ఆదేషించారు. కేంద్ర సహాయ మంత్రి ఏ. నారాయణ స్వామి.. ఈ నెల 8వ తేదీ మంగళవారం జిల్లాకు రానున్న నేపథ్యంలో.. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జేసీ సాయికాంత్ వర్మ సంబం ధిత ఏర్పాట్లపై.. అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, కడప నగర కమీషనర్ జి.ఎస్. ఎస్. ప్రవీణ్ చంద్ తో కలిసి.. సంబందిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. మంగళవారం కేంద్ర మంత్రి నిర్వహించే సమీక్షా సమావేశానికి.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, కార్యాచరణ అంశాలకు సంబంధించి పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా.. జిల్లాలో కేంద్రమంత్రి క్షేత్ర స్థాయి పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్ కుమార్ రెడ్డి, సంక్షేమ, వ్యవసాయ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-తొండూరు: ఈ ఏడాది అధిక వర్షాల వల్ల అన్ని విధాలా నష్టపోయిన ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకటరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో మొత్తం 13396 ఎకరాలు, పులివెందుల నియోజకవర్గ పరిధిలో 4188ఎకరాల చొప్పున రైతులు ఉల్లి పంట వేశారన్నారు. సాగుకు వేలాది రూపాయలు పెట్టుబడి వెచ్చించా రన్నారు. ఒక్కో రైతు ఎకరాకు రూ.30వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు చేశారన్నా రు. పంట దిగుబడి దశలో వర్షాలు రావడంతో సాగు రైతులకు దిక్కుతెలియని పరిస్థితి ఎదురైందన్నారు. ఇలాంటి కష్టకాలంలో ఉల్లి రైతులను ఆదు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో పరిహారం అందించడంతో పాటు తదుపరి పంటలను సాగు చేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వెంకటరాములు వెల్లడించారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీసీ నేతలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర రాష్ట్రంలో సైతం మంచి ఫలితాలను ఇస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. భారతదేశానికి దశ దిశ చూపగల పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన బీసీ నేతలు బండ ఎరికలయ్య, కనతల ప్రసాదు లు కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేరారు. జిల్లా అధ్యక్షుడు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎరుకలయ్య ,ప్రసాదులు కాంగ్రెస్ పార్టీలో పనిచేసి మంచి పేరు తెచ్చు కోవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు, బీసీ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, రాష్ట్ర బీసీ కోఆర్డినేటర్ కోపురి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

అన్నదానం పుణ్యకార్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యమని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శివాలపల్లి వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో శివాలపల్లెకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సుబ్బారెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసాలతో ఆలయాల దగ్గరికి భక్తులు వస్తుంటారని అటువంటి వారి ఆకలి తీర్చడం మహా పుణ్యకార్యం అన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ జి శివారెడ్డి ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఉప మండల అధ్యక్షుడు ఆర్ ఎస్ ఆర్ (చిన్న) మండల కన్వీనర్ జి ఎస్ భాస్కర్ రెడ్డి, మాసిమ బాబు, శివాల పల్లి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు పెద్ద పుల్లయ్య పోలు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మధ్యాహ్నం మున్సిపల్ హైస్కూల్ గాంధీనగర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందు లో భాగంగా ఉపాధ్యాయుల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన చక్కగా అర్థమయ్యే విధంగా వారికి పాఠాలను బోధించాలని తెలిపారు. అనంతరం కమిషనర్ విద్యార్థులకు పాఠాలను సులువు తరంగా ఏ విధంగా బోధించాలో విద్యార్థులకు బోధించారు. పలు విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల నందు ఉపాధ్యాయులు వారికి పాఠాలు ఏ విధంగా బోధిస్తున్నారు అడిగి తెలుసు కున్నారు. అనంతరం పాఠశాల నందు ఎటువంటి సమస్యలు అయినా ఉండినచో వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. విద్యార్థులందరూ కూడా క్రమశిక్షణగా విద్యని ఆటల పట్ల మరింత మంచి స్థాయిలో ఉండవలసిందిగా తెలిపారు.

అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌తో పాటు స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నరసింహులు, చంద్రమోహన్, అనుడ విసి శ్రీలక్ష్మి ...లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ : రోడ్లపై చలికి వణుకుతూ ఇబ్బంది పడుతున్న అనాధలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. దట్టమైన నల్లమల్ల అడవిలోని జ్యోతి క్షేత్రం నందు సేద తీరుతున్న అనాధలకు, పోరుమామిళ్ళ పట్నంలోని రోడ్డులపై ఉన్న అనాధలకు, భిక్షాటన చేసేవారికి ఆదివారం రాత్రి వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చలితీవ్రత అధికంగా ఉండటంతో రోడ్లపైన ఉన్న అనాధలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారికి ప్రతి ఏటా దుప్పట్లు అందజేస్తున్నామన్నారు. అనాధలను ఆదుకోవడమే తమ సంస్థ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లక్కిరెడ్డి రవీంద్రారెడ్డి, మాచిరెడ్డి శ్రీనివాస రెడ్డి, బొజ్జ ప్రసాద్, సుంకే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై రైతులు మొగ్గుచూపాలి

విశాలాంధ్ర-పులివెందుల: చిరుధాన్యాల సాగుపై రైతులు మొగ్గుచూపాలని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుంచి తృణధాన్యాలు జొన్న, కొర్ర,రాగి, సజ్జ అరికె తదితర పంటల పట్ల రైతులు మక్కువ చూపలేదన్నారు. ఒకప్పుడు ఆహార కొరత తీర్చేందుకు చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ చిరుధాన్యాల వంటకాలు సైతం సగటు మనిషి ఆరోగ్యానికి మిక్కిలి దోహదపడతాయని తెలిపారు. కిలో రెండు రూపాయలు ఆ తర్వాత కిలో రూపాయి బియ్యం వంటి పథకాలు అమలులోకి వచ్చిన తర్వాత చిరుధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయిందన్నారు. కావున ఇవి పునర్దర్శనం కావాలంటే పండించాలన్న ఉత్సాహం రైతులకు సాగుపై ప్రోత్సాహకం కల్పించాలన్న అవగాహన అధికారులకు ఉండాలని కిశోర్ వెల్లడించారు. ఆ దిశగా రైతులు విరివిగా ఆహార ధాన్యాల పంటలు సాగుచేస్తారని ఆయన ఆశించారు.

ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వార్డు పర్యటనలో భాగంగా ఆయన సోమవారం చిన్న కొండారెడ్డి కాలనీని సందర్శించారు. అక్కడ నీటి సరఫరా తదితర అంశాలపై ఆరా తీశారు. అలాగే చెత్త సేకరణ వాహనాలు సమయానికి వస్తున్నాయా అదే అన్న అంశాన్ని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నూతన ఆర్టీసీ బస్టాండు ప్రాంతలో మురుగనీటి కాల్వను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ డీఈ గురప్పయాదవ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బిల్లులు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-కలసపాడు : కలసపాడు మండలం పిడుగుపల్లె పంచాయతీ లింగారెడ్డి పల్లె పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు కొంత మందికి బిల్లులు చేసి కొంతమందికి బిల్లులు చేయలేదు. పలుసార్లు అధికారుల కు బిల్లులు ఇవ్వాలని అడిగినా బిల్లులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంవ త్సరంలో కొద్దో గొప్పలు ఉపాధి పనులు చూపి చేతులు దులుపుకుంటున్న ఉపాధి సిబ్బంది పై చర్యలు చేపట్టాలి. అక్టోబర్ నవంబర్ ఈ నెలలో రైతు పొలాలలో పనులు లేక ఇటు ఉపాధి పని లేక గ్రామీణ ప్రాంతాల లో పనులు లేక ఇబ్బందులు పడుతుంటే కలసపాడు మండల ఉపాధి సిబ్బంది పనులు చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఐ మండల సమితి ఎండిఓకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాకోబు, నారాయణ, చిన్నప్ప, భాష, దేవదానం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర దీపార్చణ మహోత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు సహస్రనామ దీపార్చణ మహోత్సవం లో దేవస్థానం ఫిట్‌పర్సన్ జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి ఆధ్వర్యంలో దేవస్థాణం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేషణలో సహస్ర దీపార్చణ మహోత్సవాలు దివంగత మఠాధిపతులు కుమారులు పెద్ద వెంకటాద్రి స్వామి, భద్రయ్యస్వామి, వీరభట్లయ్య, దత్తాత్రేయ, రెండోభార్య కుమారులు గోవిందస్వామి, వేదపండితుల మధ్య భక్తులు ప్రత్యేకం గా సహస్రనామ దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. భక్తులకు ప్రత్యేక దీపాలతో తమ కోరికలను నెరవేరే విధంగా దీపార్చణ మహోత్సవాలలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి కోరికలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం సుమారు 50 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. శరీరంపై ఎలాంటి దుస్తులు లేవు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాల ఆచూకీ తెలిస్తే 9440627658 నెంబరుకు ఫోన్ చేయాలని వారు తెలిపారు.

ఎంపీ అవినాష్‌తో తుంగా భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డితో సోమవారం స్థానిక పురపాలిక కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి పులివెందులలో భేటీ అయ్యారు. తుంగా తన దృష్టికి వచ్చిన పలు ప్రజా సమస్యలను ఎంపీకి వివరించారు. సావధానంగా ఆలకించిన అవినాష్‌రెడ్డి వాటి పరిష్కారానికి తప్పక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పులివెందులలో పార్టీ నాయకులు, శ్రేణులతో బిజీగా ఉన్న ఎంపీ అవినాష్ వెంకటరామిరెడ్డితో కొద్దిసేపు ప్రత్యేకంగా మాట్లాడడం గమనార్హం. ఈ సందర్భంగా వారి మధ్య ప్రభుత్వ పనితీరుపై ప్రజలలో ఉన్న సానుకూల అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా తుంగాతో కలిసి కడపకు చెందిన బార్ అండ్ రెస్టారెంట్ యజమాని మోహన్‌రెడ్డి తన నూతన గృహ ప్రవేశకార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఎంపీని కోరి ఆహ్వాన పత్రం అందజేశారు. ఆదివారం సింహాద్రిపురం మండలం రావుల కొలను గ్రామంలో ఎంపీ అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డితో చర్చలు జరిపిన తుంగా తిరిగి సోమవారం ఎంపీతో భేటీతో కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తుంగా వెంట 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి కూడా ఉన్నారు.

భూపేష్ రెడ్డికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కి అండగా ఉంటామని మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి కళాయగిరి ఖదీర్, జిల్లా కార్యదర్శులు రఫీ, సయ్యద్ లు ముక్తకంఠంతో తెలిపారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సారిగా స్థానిక నియోజకవర్గం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో భూపేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి కి భూపేష్ రెడ్డికి' సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కి, ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డికి ,జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ నాయకులు మదర్సా హాఫీజ్ అబ్దుల్ రహమాన్, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నజీర్ ,మున్నా, మా భాష, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధిలైట్లకు మరమ్మతులు

విశాలాంధ్ర- ముద్దనూరు : ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీలో వీధిలైట్ల మరమ్మతులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ తెలిపారు. గ్రామ పంచాయతీలో వీధి లైట్ల నిర్వహణలో భాగంగా శనివారం సర్పంచు కుమారుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఫిట్టర్ షంషీర్‌బాషా పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర- ముద్దనూరు : మండలంలోని కొర్రపాడు గ్రామ సమీపంలో ఆదివారం కంపచెట్లలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. వీరివద్ద నుంచి రూ. 3,100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జాతీయ రహదారికి మరమ్మత్తులు

విశాలాంధ్ర-చాపాడు : మైదుకూరు-ప్రొద్దుటూరు జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టారు. డివైడర్‌కు ఇరువైపులా పేరుకుపోయిన మట్టిని పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. దెబ్బ తిన్న రోడ్డును తవ్వి నూతనంగా నిర్మిస్తున్నారు. జాతీయ రహదారి మెయింటనెన్స్‌లో భాగంగా ఏడాది పొడవునా మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందని నేషనల్ హైవే అథారిటీ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా చాపాడు మండలంలోని కుందు బ్రిడ్జిపై పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించారు. చాపాడు గ్రామంలో దెబ్బతిన్న రోడ్డును నూతనంగా నిర్మించారు. దుకాణాల వద్ద పేరుకుపోయిన మట్టిని తొలగించారు.

నేడు గండి ఆలయం మూసివేత

విశాలాంధ్ర-చక్రాయపేట : చంద్ర గ్రహణం సందర్భంగా మంగళవారం గండి వీరాంజనేయ స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి తెలిపారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆలయం తలుపులు మూసివే స్తామన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

కేన్సర్ చిన్నారికి పరామర్శ

విశాలాంధ్ర- పుల్లంపేట : తోటి విద్యార్థులతో కలసి సంతోషంగా చదువుకోవాల్సిన ఆ చిన్నారి కేన్సర్‌తో పోరాటం చేయాల్సి వచ్చింది. అనంతంపల్లి జెడ్పి హైస్కూల్లో అతడు 8వ తరగతి చదువుతున్నాడు. మండల పరిధిలోని రెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన హరీష్ కుటుంబ సభ్యులు తమ బిడ్డకు వచ్చిన వ్యాధి నయం చేయించడం కోసం కర్నూలు, తిరుపతి, చెన్నై వంటి నగరా లలోని ప్రముఖ వైద్యశాలలో చూపించారు. ప్రస్తుతం హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. ఈ విషయం తెలిసి కేన్సర్‌తో పోరాడుతున్న హరీష్‌ను ఆదివారం మానవహక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా మహిళా చైర్ పర్సన్ అన్నపూర్ణమ్మ పరామర్శించారు. హరీష్‌ను కాపాడేందుకు దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి: కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియ, డిఆర్ఓ సత్యనారాయన, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా తప్పు లు లేకుండా పరిష్కార నివేదిక పంపాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శనివారం లోపల క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల హెచ్వోడీలు నియోజకవర్గాలలో పర్యటించి ప్రజల నుంచి వచ్చిన చిన్న చిన్న సమస్యలను ఆకడికక్కడే పరిష్కరించాలన్నారు. గత డిఆర్సి సమావేశంలో వచ్చిన సమస్యలపై టేకెన్ యాక్షన్ రిపోర్ట్ 15 రోజుల లోపల సిపిఓకు సబ్మిట్ చేయాలన్నారు. తరువాత జరగబోయే డిఆర్సి సమావేశానికి ఈ సమావేశంలో వచ్చిన సమస్యలన్నీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చాలాచోట్ల కడప, చిత్తూరు పాత జిల్లాల పేర్లు కనిపిస్తున్నాయని అధికారులందరూ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

మీట్స్ 154 మంది విద్యార్థులకు అసెంచర్‌లో ఉద్యోగాలు

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, మదనపల్లె కళాశాల నందు బి.టెక్ మరియు ఏం.సి.ఏ చివరి సంవత్సరము విద్యార్థులకు అసెంచర్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 154 మందికి ఉద్యో గాలు లభించినట్లు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు బి.టెక్ నందు ఈ.సి.ఈకి చెందిన 50 మంది, సి.ఎస్.ఈ 54 మంది, సి.ఎస్.టీ 28 , మెకానికల్ 5, ఈ.ఈ.ఈ 9 సివిల్ - 2 మరియు ఏం.సి.ఏ 6 చెప్పున ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులలో 5 మంది విద్యార్థు లకు 6.5 లక్షల సంవత్సరానికి జీతం అలగే, 149 మంది విద్యార్థులకు 4.5 లక్షల సంవత్సరానికి జీతం అని అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్. యువరాజ్ తదితరులు అభినందనలు తేలియాజేశారు.

ఘనంగా కార్తీక్ సోమవారం దీపోత్సవాలు

విశాలాంధ్ర -రామాపురం : పవిత్ర కార్తీక మాసం రెండో సోమవారం ఆలయాల్లో విశేషంగా పరమశివుడికి అభిషేకాలు పూజలు భక్తులు ఉదయం నుండే ముమ్మరంగా నిర్వహించారు. అనంతరం ఆలయా లలో ఉదయం సాయంత్రం దీపోత్సవాలు తోపాటు ఆకాశ దీపం కార్తీక పౌర్ణమి సందర్భంగా 360 ఒత్తులతో కూడిన దీపాలను వెలిగిం చారు. పరమశివుడి పాకారంలో దీపాలను ఏర్పాటు చేసి ఉసిరికాయ లపై నూనె వత్తులను వెలిగించారుమండలంలోని హరి హరాలయం లో అయ్యప్ప స్వాములు ఘనంగా కార్తీక సోమవారం పూజలు నిర్వహించారుగోపగుడిపల్లి గువ్వల చెరువు ఘాట్లోని భవాని శంకర ఉమామహేశ్వర ఆలయం చిట్లూరు తోపల్లి దేవలంపల్లి కల్పన చెరువు అగ్రహారం కలవకుట్టివాండ్లపల్లె కొత్తపల్లి గంగనేరు కంబారాణి గుట్టలో వెలసిన ద్వాదశ జ్యోతిర్లింగాలు కుమ్మరపల్లి బండపల్లి హసనాపు రం లోని మూలస్థాన ఈశ్వర ఆలయం విశేషంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు పూజలు దీపోత్సవాలు నిర్వహించారు.

ఆ కోడి ధర రూ.70,000

విశాలాంధ్ర - రామాపురం : చెన్నూరు మండలానికి చెందిన జితేందర్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలో 70000 చెల్లించి కోడిని కొనుగోలు చేశారు. చెన్నూరు మండలానికి చెందిన జితేందర్ రెడ్డికి మేలు రకం కోడి జాతుల పెంపకంపై మక్కువతో కోళ్లను పెంచుతున్నాడు. చిలకముక్కు కోడి జాతి అధిక ధరల కొనుగోలు చేసి తన వద్ద 20 కోళ్లు ఉన్నట్లు తెలిపారు. ఇటీవలనే 1,20, 000 తో కోడిపుంజును విక్రయించినట్లు తెలిపారు. కోడిగుడ్డు ధర 15 వందల నుంచి 20వేల వరకుఅమ్మ కం జరుగుతుందన్నారు. మేలురకం చిలక జాతి కోళ్ళు రెండు నెలలకు ఒకసారి గుడ్లు పెడతాయి అన్నాడు.

ఎన్ఆర్ఐ టీడీపి సెయింట్ లూయిస్ (యుఎస్ఏ) వైస్ ప్రెసిడెంట్ గా చెంచు వేణుగోపాల్

విశాలాంధ్ర-గాలివీడు : ఎన్ఆర్ఐ టీడీపీ సెయింట్ లూయిస్ (యుఎస్ఏ) మున్సోరి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేసినట్లుగా చెంచు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గాలివీడు మండ లంలోని గోరాన్ చెరువు గ్రామానికి చెందిన చెంచు వెంకట్రెడ్డి కుమారుడు చెంచు వేణుగోపాల్ రెడ్డి(ఎన్ఆర్ఐ) గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వుండటాన్ని గుర్తించిన అధినాయకత్వం తనకు ఈబాధ్యతలు అప్పజెప్పం తనమీద మరింత భాధ్యతను పెంచిందన్నారు.తన ఎంపికకు సహకరించిన టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు,పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనువాసులు రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

విశాలాంధ్ర - రామసముద్రం : మండలంలోని ఊలపాడు పంచాయతీ,దిన్నెపల్లె వద్ద ఉన్న శ్రీ గెవితిమ్మరాయ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ లు విజ్ఞప్తి చేశారు.సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మండల వైకాపా కన్వీనర్ భాస్కర్ గౌడ్,వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెయిన్ రోడ్డులో నుండి ఆలయం వరకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి మంజూరు చేసేందుకు కృషిచేస్తామ న్నారు. అంతేకాకుండా మోరుకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్ర మంలో కనగాని గెవన్న, మల్లికార్జున, సుభాష్, రమేష్ పాల్గొన్నారు.

అక్టోబర్ విప్లవంతోనే సమ సమాజానికి నాంది

సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర -మదనపల్లి: నూట ఐదు సంవత్సరాల క్రితం జరిగిన మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవంతో సోవియట్ యూనియన్ ప్రపంచ చరిత్ర గతినే మార్చివేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు పేర్కొన్నారు. సోమవారం ఎస్టీయు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోవియట్ విప్లవం నూతన సమాజా నికి నాంది పలికిందని ఒకరిని మరొకరు దోపిడీకి గురికాకుండా విముక్తి చేయబడిందన్నారు . ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక పీడిత ప్రజలలో ఆశను, విశ్వాసాన్ని కలిగించిం దని ఎక్కడైతే ప్రజల శ్రమ గుర్తింపబడుతుందో, గౌరవింపబడుతుందో అక్కడ... శ్రమజీవులు, కర్షకులు, సామాన్య ప్రజలు సృష్టించిన సంపద...కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించబడదన్న విషయం నిరూపితమైందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం వలన సోవియట్ యూనియన్‌లో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, అనారోగ్యం మొదలైనవి అతి తక్కువ వ్యవధిలో నిర్మూలింపబడ్డాయన్నారు. దేశ శాస్త్ర, సాంకేతిక రంగంలో భారీ ప్రగతిని సాధించిందన్నారు, సోవియట్ రష్యా, అత్యంత సంపన్నమైన, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశమైన అమెరికాతో పోటీ పడేలా అన్ని రంగాలలో ఎదురు నిలిచిందన్నారు. నయా ఉదారవాద విధానాల వలన వారి జీవనోపాధి చితికిపోయి నప్పటికీ, జీవన ప్రమాణాలు పడిపోయినప్పటికీ వారి చూపు సోషలిజం కోసం చేసే పోరాటాలపై మళ్లడం లేదు. కానీ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రత్యామ్నాయం కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మురళి ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య కోశాధికారి మదన్ ఏఐటీయూ సురేష్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు

కాపు సంక్షేమ యువసేన జిల్లా ఉపాధ్యక్షులుగా నవీన్ రాయల్

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : కాపు సంక్షేమ యువసేన అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా మదనపల్లెకు చెందిన మజ్జాల నవీన్ రాయల్ ను రాష్ట్ర నాయకత్వం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం నవీన్ రాయల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు కాపు సంక్షేమ సేన పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.కాపుల సంక్షేమానికి హితోదకంగా కృషి చేస్తానని ప్రకటించారు. వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరి రామ జోగయ్య, సమ స్వయకర్త సత్యనారాయణమూర్తి,రాష్ట్ర యువసేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్,ప్రధాన కార్యదర్శి సత్యశేఖర్,కడప, అన్నమ య్య జిల్లాల ఇన్‌ఛార్జ్ కో-ఆర్డినేటర్ యర్రం శెట్టి మస్తాన్ రాయల్,యువసేన రాష్ట్ర కార్యదర్శి అనంత రాయల్,అన్నమయ్య జిల్లా యువసేన అధ్యక్షులు నరసింహ, పార్లమెంటరీ కాపు సంక్షేమ సేన అధ్యక్షురాలు రెడ్డి రాణి,రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

దేశాన్ని ముందుకు నడిపించే సత్తా కాంగ్రెస్‌కే ఉంది

ఏపీసీసీ ఉపాధ్యక్షులు షాజహాన్ బాషా

విశాలాంధ్ర - నిమ్మనపల్లె : దేశాన్ని ముందుకు నడిపించగల సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఏపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా ఉద్ఘాటించారు. సోమవారం ఆయన నిమ్మనపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్రోల్,గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయని,నిత్యావసర వస్తువులు కొనే పరిస్థితిలో సామాన్య ప్రజలు లేరన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రకు అన్నివర్గాల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, 2024లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీస్టేట్ జాయింట్ కో-ఆర్డినేటర్ నాగూర్ వల్లి,నిమ్మనపల్లి మండల కాంగ్రెస్ పార్టి ప్రెసిడెంట్,పీసీసీ మెంబెర్ శంషీర్,మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డీసాహెబ్,మహిళా అధ్యక్షులు రెడ్డిబూ,రఘుపతి నాయుడు,జబీవుల్లా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-నందలూరు :: కార్తీక మాసం పురస్కరించుకొని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ అగస్తీశ్వర స్వామి దేవస్థానం, గుండ్లూరు నందు భక్తుల మరియు ప్రజల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్, నందలూరు వారి ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన పురజనులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ విచ్చేసిన భక్తులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదాన కార్యక్రమం ఎంతో పుణ్యకార్యమని, ఇటువంటి కార్యక్రమం చేసి పలువురి ఆకలి తీర్చిన లయన్స్ క్లబ్ నందలూరు వారు ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన్నెం రామమోహన్ ఎస్ఐ అఫ్ పోలీస్, నందలూరు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామన బోయిన గురు ప్రసాద్, కొత్తపల్లి రాజా చారి, కానకుర్తి వెంకటయ్య, పుత్తా వెంకటేష్, బండారు రెడ్డి శేఖర్ గౌడ్, వెంకటేష్, మహేశ్వర్ గౌడ్, భారతాల శ్రీధర్ యాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి,మట్టి బాబు, పాటూరు రమేష్, పాటూరు సుబ్బు, చామంచి పెంచలయ్య, సుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు.

వైభవంగా జ్వాల తోరణ కార్యక్రమం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు నక్కపల్లి శివాలయం గుండాలకొన శ్రీ కర్కటేశ్వర స్వామి దేవస్థానం నందు ఇతర శివాలయాలు కార్తీక సోమవారం మరియు కార్తీక పౌర్ణమి సంధర్భంగా స్వామి అమ్మవార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అమ్మవారికి చంకి అలంకారము ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి కాయ కర్పూరము సమర్పించి నేతితో దీపవెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సంధర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్తీక పౌర్ణమి సంధర్భంగా కార్తీక జ్వాల తోరణం వెలిగించారు దీనితో శివనామ స్మరణతో దేవాయం మారుమోగింది.

దహన సంస్కారాలకు నీటివసితి ఏర్పాటు

విశాలాంధ్ర- నందలూరు :: మండ లంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయ తీలోని చేయ్యేరు నదితీ రాన దహన సంస్కారా ల కోసం సర్పంచ్ జంబు సూర్యనారా యణ చొరవతో అరవపల్లి గ్రామానికి చెందిన తుంటి నందా యాదవ్ నీటి వసతి ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ ప్రాంతంలోని గ్రామపంచాయతీ పంపు హౌస్ సమీపంలో నీటి తొట్టి ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సోమవారం నందా యాదవ్ సహకారంతో నీటి ట్యాంకర్. మోటార్. స్నానాలు చేసేందుకు కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగింది. 24 గంటలు ఎప్పుడైనా దహన సంస్కారాలకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు.. నంద లాంటి వ్యక్తులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఈ సందర్భంగా ఆయనను సర్పంచ్ జంబు సూర్యనరాయణ అభినందించారు. అనంతరం పూజలు నిర్వహించి మంచినీటి వసతి ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టియుసి మండల అధ్యక్షులు తుమ్మది శివకుమార్. వైఎస్ఆర్ సేవాదళ్ నియోజవర్గ కార్యదర్శి పొమ్మిలశివ నరసింహులు, పంచాయతీ వాటర్ మ్యాన్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దోపిడీదారుల వెన్నులో వణుకు పుట్టించిన లెనిన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రపంచంలో పెట్టుబడిదారుల, దోపిడీ దారుల వెన్నులో విప్లవ వీరుడు లెనిన్ వణుకు పుట్టించి అంతమొందించారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పేర్కొన్నా రు. మహత్తర విప్లవం విజయవంతమై 105 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం అమరజీవి మలిశెట్టి రామకృష్ణయ్య చిన్నయ్య భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి రైతులను, కార్మికులను ఏకం చేసి సమాజ స్థాపన దిశగా విప్లవ ఉద్యమం నిర్మించి రష్యన్ జార్ చక్రవర్తుల నిరంకుశ దోపిడీ పాలనను అంతమొందించారన్నారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, రమణ, శంకరయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఓబులవారిపల్లి మండలంలో మండల కార్యవర్గ సభ్యురాలు నాగమ్మ, పుల్లంపేట మండలంలో సెల్వం కుమార్, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడీ శివయ్య, పెనగలూరు మండలంలో సిపిఐ మండల కార్యదర్శి జి ఆదినారాయణ, రాజశేఖర్, తదితరులు లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

కామ్రేడ్ లెనిన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు సిపిఐ చిట్వేలు మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మండల సహాయ కార్యదర్శులు కేశం ప్రసాద్. సామా గంగయ్య ఆధ్వర్యంలో వీఐ లెనిన్ ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పాల్గొనడం జరిగినది. వారు మాట్లాడుతూ 1917లో రష్యాలో అక్టోబర్ 25 న విప్లవ విజయవంతమై ప్రపంచంలో ప్రధమ సోషలిస్టు రాజ్యం ఏర్పడింది అన్నారు. ఈ ముహూర్తర విప్లవానికి లెనిన్ నాయకత్వం వహించి విజయవంతం చేశారు. అంత గొప్ప సోషలిస్టు విప్లవ 105 వ వార్షికోత్సవం సందర్భంగా ఆ దేశ విప్లవ వీరులకు జేజేలు పలుకుతూ ఆ ప్రజానీకానికి సంఘీభావం తెలపాల్సివుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు సిగి చెన్నయ్య, సిపిఐ నాయకులు గిరిబాబు,లక్ష్మీనరసయ్య, మధు, నాగేషు, నరేష్ పాల్గొన్నారు.

పుస్తకాలతో ప్రపంచ జ్ఞానం లభిస్తుంది : సీఐ విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పుస్తకాలను చదవడం ద్వారా ప్రపంచ జ్ఞానం లభిస్తుందని సీఐ ఎస్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాలాంధ్ర బుక్ హౌస్ వ్యాన్ సిబ్బంది ఆధ్వర్యంలో విశాలాంధ్ర సంచార వాహనాన్ని సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ లభించని పుస్తకాలు విశాలాంధ్ర బుక్ హౌస్ వ్యాన్‌లో లభిస్తాయన్నారు. పుస్తకాలను చదవడం ద్వారా మానసిక వికాసం ఏర్పడుతుం దన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ విజ్ఞానానికి నిలయమన్నారు. తెలుగు సాహితి వైతాళికు లైన కందుకూరి, గురుజాడ, గిడుగు రామ్మూర్తి, సాహిత్యాన్ని విశాలాంధ్ర వెలుగులోకి తెచ్చిందన్నారు. విశాలాంధ్ర పబ్లికేషన్స్ ప్రచురించిన అనేక సాహిత్య గ్రంథాలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పురస్కరించుకొని 1 నవంబర్ 2022న మంగళవారం ఉదయం ఏ-కన్వెన్షన్ సెంటర్, విజయవాడలో వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ నగదు పురస్కారంతో పాటు మెమొంటో, ప్రశంసాపత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం సంతోషకరమన్నారు. అందుబాటులోకి వచ్చిన విశాలాంధ్ర బుక్‌హౌస్ ను విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు, పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాలాంధ్ర బుక్ హౌస్ వ్యాన్ ఇన్చార్జి కె వెంకటాద్రి మాట్లాడుతూ విశాలాంధ్ర ప్రచురణాలయం 1953 జనవరి 1న ఆవిర్భవించిందన్నారు.నాటి నుండి 69 సంవత్సరాలుగా అభ్యుదయ వామపక్ష సామాజిక శక్తుల సంఘటిత పోరాటాలకు విశాలాంధ్ర వెన్ను దన్నుగా నిలుస్తూ మరోవైపు తెలుగు సాహిత్య, సాంస్కృతిక వికాసానికి సోషలిస్టు తాత్విక సాహిత్య భావాల ప్రచారానికి నిర్విరామంగా కృషి కొనసాస్తుందన్నారు. తెలుగు సాహిత్యంతో పాటు ఇంగ్లీష్ గ్రామర్, పర్సనాలిటీ డెవలప్మెంట్, సైకాలజీ, సైన్స్ పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు,నవలలు, కథలు పుస్తకాలు మరియు చిన్న పిల్లలకు సంబంధించిన పుస్తకాలు లభిస్తాయన్నారు.3 రోజుల పాటు కోడూరు హెడ్ పోస్టాఫీసు వద్ద విశాలాంధ్ర సంచార వాహనం స్థానికులకు అందుబాటులో ఉంటుందన్నారు. విశాలాంధ్ర సంచార వాహన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి వంకర సుబ్రమణ్యం, విశాలాంధ్ర బుక్ హౌస్ స్టాఫ్ శంకరయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర- పీలేరు: పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పీలేరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించారు ఈ నేపథ్యంలో అక్కడక్కడ మురికి నీటి కాలువలతో పేరుకుపోయిన చెత్త ను పంచాయతీ కార్మికుల చేత తొలగించి డ్రైనేజీ లో ఉన్న మురికి నీటి ని తొలగించారు పంచాయతీ పరిధిలోని ఏ సమస్య వచ్చినా నేరుగా తమకు ప్రజలు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మంలో పీలేరు సర్పంచ్ యంగ్ స్టార్ హబీబ్ భాషా తో పాటు పీలేరు పంచాయతీ ఈవో రెడ్డి ప్రసాద్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ రవి. వార్డు సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎస్ఐ రామకృష్ణ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని అగ్రహారం సమీపం లో జిమ్ సెంటర్‌ను ఎస్ఐ రామకృష్ణ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కటింగ్ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిమ్ సెంటర్‌ను మండలంలోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాయామం ఆరోగ్యానికి ముఖ్యమని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె నాయకులు పల్లం చందు, తిరుపాల్ నాయక్ ,షేక్ సలీం భాష, జనసేన మండల అధ్యక్షుడు ఓబులేసు, రామా శ్రీనివాసులు, జయరామ్ పాల్గొన్నారు.

కొత్తకోట డాక్టర్ కన్నుమూత

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాయల్పాడు ప్రజానీకానికి ఆరు దశాబ్దాల పాటు విశేష వైద్య సేవలు అందించిన ప్రసిద్ధ వైద్యులు కొత్తకోట డాక్టర్ (82) (డాక్టర్ జి. లక్ష్మీనారాయణ)సోమవారం మృతి చెందారు. బి. కొత్తకోట కు చెందిన ఆయన వైద్య విద్యను పూర్తిచేసిన తరువాత 1962లో వాయల్పాడుకు చేరుకొని ప్రాక్టీసును ప్రారంభించి పేదల వైద్యుడిగా పేరొందారు. వాల్మీకిపురంలో వైద్య వృత్తిలో ప్రైవేటు ప్రాక్టీస్ ను ప్రారంభించిన తొలి వైద్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ. ఆయన బి. కొత్తకోట నుంచి వచ్చి స్థిరపడడంతో స్వస్థలం పేరుతో 'కొత్తకోట డాక్టర్' గా ప్రసిద్ధి చెందారు. పేదలు, దళితులకు ఉచితంగాను వైద్య సేవలు అందించారు. వాయల్పాడు పట్టణం సహా, పరిసర గ్రామాల ప్రజలకు కూడా విశేష వైద్య సేవలను అందించిన కొత్తకోట డాక్టర్ మరణ సమాచారం పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి , ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె. కృష్ణమూర్తి, వైసీపీ నాయకులు చింతల వివేకానంద రెడ్డి , అబ్దుల్ కలీమ్, నీళ్ల భాస్కర్,శ్రీధర్ రాయల్, మదన మోహన్ రెడ్డి , కె. నరసింహులు, చికెన్ మస్తాన్ తదితరులు వైద్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. డాక్టర్ లక్ష్మీనారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులును ఎన్నుకోవాలి

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా జి.రెడ్డివారిపల్లి సర్పంచ్ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని మండల కో ఆప్షన్ మెంబర్ కలీం భాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తెలుగుదేశం పార్టీ కంచుకోట అయినటువంటి రెడ్డివారి పల్లెలో కనీ విని ఎరుగని రీతిలో అఖండ మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. మండల వ్యాప్తంగా అన్ని సర్పంచ్ స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే కావడంతో అధిష్టానం ఆదేశాలతో పోటీ లేకుండా శ్రీనివాసులను సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విధంగా చేయడం వలన పార్టీ ప్రతిష్ట మరింత పెరుగుతుందని అన్నారు. యువకుడు ఉత్సాహవంతుడు పార్టీ కోసం కష్టపడి పని చేసే వ్యక్తిని ఎన్నుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.

ఆక్రమణదారుని నుంచి స్థలాన్ని కాపాడండి

కలెక్టర్‌కు మట్లిపంచాయతీ ప్రజలవినతి

విశాలాంధ్ర-వీరబల్లి : పురాతన కాలం నుండి పీర్ల స్థలంగా భావిస్తూ వేడుకలను జరుపుకునే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారుని నుంచి కాపాడాలని మండల పరిధిలోని మట్లి పంచాయితీ మట్లి పెద్దూరు, ఒదివీడు పంచాయితీ కావలిపల్లి గ్రామాల ప్రజలు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ పెద్దల కాలం నుంచి రెండు గ్రామాల ప్రజలు మతాలకు అతీతంగా మొహరం వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న ప్రదేశాన్ని రామాపురానికి చెందిన చామర్తి గంగరాజు ఆక్రమించారని వారు తెలిపారు. ఆ ప్రదేశం ఆక్రమణకు గురి కావడం వలన రెండు గ్రామాలలో పాటు చుట్టుప్రక్కల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా దైవస్వభావంగా భావిస్తూ కాపాడుకున్న స్థలం ఆక్రమణకు గురి కావడంతో ఇక మీదట పీర్ల పండగ జరుపుకోవడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. ఆ ప్రదేశంలోనే పీర్ల పండగ జరుపుకోవాలని పెద్దల ఆనవాయితీగా ప్రతి ఏటా అక్కడ మొహరం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆక్రమణ ధారుడు రోజు రోజుకు ఆ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తూనే వున్నాడని తెలిపారు.ఆ ప్రదేశం మొత్తం ప్రభుత్వ స్థలం అయినప్పటికీ ఇది నా స్థలం అంటూ ఆక్రమించి తోటలు వేశాడని వారు తెలిపారు. ప్రభుత్వ స్థలం అందులో మొహరం వేడుకలు జరుపుకునే ప్రదేశాన్ని అక్రమించుకోవడం పట్ల తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయమై వీరబల్లి తహశీల్దార్ కు ఇది వరకే పిర్యాదు కూడా చేయడం జరిగిందని వారు తెలుపుతున్నారు. కావున దయవుంచి ఆ స్థలాన్ని పరిశీలించి ఆక్రమణదారుని నుంచి కాపాడి పీర్ల పండగ జరుపుకోవడానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను వినతి పత్రంలో కోరినట్లు రెండు గ్రామాల ప్రజలు తెలిపారు.

శ్రీచైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - మదనపల్లె : చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో పనిచేస్తున్న శివ అనే ఉపాధ్యాయుడు అక్కడే ఏడవ తరగతి చదువుతున్న హరీష్ అనే విద్యార్థిని చేతిరాత సరిగా లేదని చితకబాదం హేయమైన చర్య అని, దీన్ని ఖండిస్తూ సోమవారం స్థానిక మదనపల్లి అనిబిసెంట్ సర్కిల్‌లో ఏఐఎస్ఎఫ్ మదనపల్లి సమితి ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య,కోశాధికారి మాధవ్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని చేతిరాత బాగలేదని నేపథ్యంతో గొడ్డును బాదినట్లు బాదిన శివ అనే ఉపాధ్యాయునిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నారాయణ, శ్రీచైతన్య, శ్రీచైతన్య టెక్నో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల,కళాశాలలో ఇలానే ఫీజులు కట్టలేదని విద్యార్థుల సరిగ్గా పాఠశాలలకు కళాశాలకు రాలేదని దానికి సంబంధిత ఫీజును కట్టలేదని పేరుతో అనేక రకాలుగా విద్యార్థులను,తల్లిదండ్రులను వేధించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ల యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇలా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరే ముందు విద్యార్థులు,తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని తెలియజేశారు.ఇకనైనా తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో తమ యొక్క పిల్లలని చేర్పించి ప్రభుత్వ విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని కోరారు.అదేవిధంగా చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చూస్తే ఊరుకోం: ఆర్‌జీఎస్



విశాలాంధ్ర - మదనపల్లె : ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదంటూ అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర గిరిజన సమైక్య (ఆర్‌జీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు కోనేటి దివాకర్ రావు ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 35 లక్షల మంది షైబిడి షెడ్యూలు తెగలు ఉన్నారని,2011 సామాజిక సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 5 ,27,676 ఎస్టి కుటుం బాలు ఉండగా ఈ కుటుం బాలన్నీ దుర్భర పేదరికంలో విద్య, వైద్యం, సంక్షేమ, రాజ్యాంగ రక్షణలు అందక మానవ అభివృద్ధి సూచికలో అత్యధిక దిగువ స్థానంలో ఉన్నారన్నారు.గిరిజనులందరూ నిరుపేదలు రెక్కాడితే డొక్కాడని వారు,వ్యవసాయ కూలీలు,దినసరి వేతన కార్మికులు సంవత్సరానికి 100 రోజులు కూడా పని దొరకని నిరుపేదల్లో నిరుపేదలు పక్కా గృహాలు,పారిశుద్ధ్యం, తాగునీరు, పోషకాహారం లేని గిరిజన ఆవాసాలు తాండాలు సంక్షోభంలో మునిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం బోయ,వాల్మీకి, బెంతో ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యాముల్ ఆనంద్ కుమార్ తో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి మూడు నెలల్లో నివేదిక ప్రభుత్వానికి అందించాలని జీవో నెంబర్ 52ను తీసుకురావడం చాలా దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో పీటీఎం శివప్రసాద్, యానాది గంగులప్ప,బండి రమణ,చంద్ర ఈశ్వర,దండు రామచంద్ర, వేంపల్లి రమణ,చంద్ర కాలనీ విశ్వ,గాలేటి నరేంద్ర,గంగాధర్ గాలేటి, అశోక్, రవితేజ, భాస్కర్, శంకర్ వినోద్, రాజశేఖర్, ఆటో రామచంద్ర, కోనేటి ఆనందరావు, శ్రీరాము లు, పూల గంగులప్ప, రామాం జనేయులు, స్వర్ణలత, లక్ష్మమ్మ, రామక్క లచ్చమ్మ, వెంకటలక్ష్మి, శ్యామలమ్మ ఇంకా గిరిజనలు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలపై కలెక్టరుకి ఫిర్యాదు



విశాలాంధ్ర-నందలూరు: నందులూరు మండల రెవెన్యూ టంగుటూరు పంచాయతీ పరిధిలో సుమారు 200 ఎకరాలు భూమి కబ్జాలకు గురి అయినట్లుగా గత నెల 26వ తేదీన నందలూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి కొంత మంది సన్నకారు రైతుల మీద చేసిన ఆరోపణలు పూర్తిస్థాయిలో అవాస్తవమని, వాస్తవాలు ఏమిటో విచారణ జరిపి నిజానిజాలను తేల్చాలని ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భువన బోయిన లక్ష్మీనరసయ్య లేబాక వైసీపీ సీనియర్ నాయకులు అన్నం నాగేంద్ర, నెల్లూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మరియు హర్షవర్ధన్ రెడ్డిలు స్పందనలో కలెక్టర్‌కి వినతి పత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సిద్దవరం గోపిరెడ్డి అవాస్తమైన ఆరోపణలు చేస్తూ అధికారులను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నా రని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి భూమి అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అసైన్డ్ కమిటీ విధానం ద్వారా అర్హులైన పేద వాళ్లకు భూములు ఇచ్చేందుకు అధికారులు తెలిపామని ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతుండగా ఓర్వలేని గోపిరెడ్డి కుట్రలకు కుతంత్రాలకు పాల్పడుతూ కలెక్టర్‌కి తప్పుడు సమాచారం ఇచ్చి జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా పడేటట్లు చేస్తూ, తన ఆధీనంలో వున్న 100 ఎకరాల భూమిని కాపాడుకోవాలని, గతంలో అసైన్డ్ కమిటీ జరగకుండా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న విధంగానే ఇప్పుడు కూడా ఆ రీతిలో చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, తనకు నిజంగా నిస్వార్థమైన సేవాభావం ఉంటే తన ఆధీనంలో ఉన్న సబ్ డివిజన్ కాని భూములను పంచాయతీ పరిధిలో వున్న ప్రతి సన్న కారు రైతుకు పంచాలని కోరారు. ఇదే విషయాన్ని రాజంపేట ఆర్డిఓ, నందలూరు మండలం ఎమ్మార్వోల దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. విచారణ జరిపి సన్నకారు రైతులకు పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్టుగా చెప్పారు. ఇప్పటికైనా తన కుయుక్తులను ఆపుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీనరసయ్య, అన్నం నాగేంద్ర, లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, ఎంపిటిసి పెంచలయ్య చింతకాయలపల్లి యూత్ టంగుటూరు యూత్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి గ్రస్తుల దత్తత



విశాలాంధ్ర-నందలూరు :మండలం లోని ఇద్దరి క్షయవ్యాధిగ్రస్థులను అన్నమ య్య యువశక్తి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుణా యాదవ్ దత్తత తీసుకొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నందలూరు మండలంలోని ఇద్దరి క్షయ వ్యాధి గ్రస్తులను అన్నమయ్య యువశక్తి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని 6 నెలల పాటు పౌష్టిక ఆహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇటీవల నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఒక టిబి వ్యాధి గ్రస్తుడిని దత్తత తీసుకోవడం జరిగిందని, మండలంలో మిగతా 13 మంది పేద క్షయ రోగులకు పౌష్టిక ఆహారం అందించడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మండల టీబీ యూనిట్ అధికారిని డాక్టర్ సృజన కోరారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల ఎంపిపి మేడా విజయభాస్కరరెడ్డి, టీ బీ సూపరువైజర్స్ జయ ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీ వెంగమ్‌రాజుగారిపల్లె అంగన్వాడి కేంద్రం స్థల సమస్యను అధికారులు పరిష్కరించారు. విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేష్ నాయక్, డిఈ నాగిరెడ్డి, ఏఈ నాగరాజా, సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు నాయక్, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య వారి ఆధీనంలో పాఠశాలకు సంబంధించిన తరగతి గదుల పై పరిశీలించి 3, 4, 5 తరగతులపై కింద గదుల్లో అంగన్వాడీ కేంద్రము పక్కన ఒకటి రెండు తరగతుల గదులుగా ఉన్నాయని పైభాగాన అంగన్వాడి కేంద్రం పైన కొత్త బిల్డింగును కట్టడానికి అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకొని రేపు నుంచి పనులు కొనసాగించడానికి మండల విద్యాశాఖ అధికారి మరియు ఇంజనీర్ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు నిర్ణయం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వీరబల్లి : కార్తీక సోమవారం శుభ సందర్భంగా మండలంలోని స్థానిక హరిహరాజుల ఆలయం, పలు గ్రామ పంచాయతీలలో ఉండే శివాలయాలు ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడాయి శివాలయంలో వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు , హెూమం నిర్వహించారు. వీటితోపాటు కార్తీక సోముల పండగ జరుపుకున్నారు. హరిహరాదల ఆలయంలో వేద పండితులచే పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మిట్టపల్లి. బాలాజీ కాలనీ దళితులకు ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండల దళితులకు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని, సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్, వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యుయు), ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ద్దేశించి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి మాట్లాడుతూ దళితులు ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు దక్కాలని అగ్రవర్ణ భూస్వాములు భూ కబ్జాలకు పాల్ప డుతు న్నారని ఆరోపించారు. స్థానికేతరులకు బోగస్ పట్టాలతో అనుభ విస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు స్థానిక దళితులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఒక్క ఎకరా పేదలకు భూమి పంచ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరమైనా, ఒక్క ఎకరా పేదోడికి పంచ లేదన్నారు. అసైన్మెంట్ కమిటీ సమావేశంలో జర పలేదన్నారు. నవరత్నాల్లో, భూ పంపిణీ చేర్చుకొని అమలు చేయాలన్నారు. అసైన్మెంట్ తో సంబంధం లేకుండా బోగస్ ఆన్లైన్ చేసిన భూములను విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆ భూమి పేదలకు పంచాలన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల ప్రకారం దళితులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఒబిలి పెంచలయ్య మద్దతు తెలియజేస్తూ దళితులకు భూమి

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

తక్కితేనే, దళితుల ఆత్మగౌరవంగా బతుకుతారని చెప్పారు. దళితులకు భూములు దక్కేవరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం తహశీల్దార్ మురళీకృష్ణకి, వ్యక్తిగత అర్జీలు, వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల కన్వీనర్ బొజ్జ శివయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మడగలం ఆనందయ్య గ్రామ స్తులు లక్ష్మీ నరస య్య, సుజాత, సుమలత, ద్వారకమ్మ. సుగుణమ్మ, సుభాషిని పాల్గొన్నారు.

తంబళ్లపల్లి పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లి పోలీసు స్టేషన్ ను అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ తనిఖీలు చేశారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న సీజ్ చేసిన కేసులో ప్రాపర్టీని త్వరగా డిస్పోజల్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు . పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు, పోక్సో, రేప్ కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ, రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద

, హెూటల్స్, లాడ్జిలు, లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసిం గ్ చేయాలని, సమర్థవంత మైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టా లని, రాత్రి, పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్, 174 కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, మ్యాట్రిమోనియల్ ఇష్యూస్ పై దృష్టి పెట్టాలి. అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , పోక్సో నేరాలపై అవగాహన చేయాలి. అనంతరం పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి డిపిఓ లో పెండింగ్ సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు వారి సమస్య లను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న వార్డు మహిళా పోలీసులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ గారితో పాటు మదనపల్లి సబ్- డివిజన్ ఇన్చార్జి డీఎస్పీ రవి కుమార్ , ములకలచెరువు సి.ఐ సాదిక్ అలి, ఎస్ బి సి.ఐ సత్యనారాయణ, ఎస్సై శోభా రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లలకు జీతాలు ఇవ్వాలి :సీపీఐ



విశాలాంధ్ర -రామాపురం : కరోనా ఆపత్కాలంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్లను పొగిడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం ముందుకు రాలేదని సీపీఐ రామాపురం మండల కార్యదర్శి చెంద్రాయుడు ఆరోపించారు. ఏఐటీయూసీ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం రామాపురం ఎంపీడీఓ గారికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లిం చాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వాలని కోరితే ఆయన తిరస్కరించారు.గ్రీన్ అంబాసిడర్ వర్కర్లను అవమానపరిచారని నిరసనగా సీపీఐ నాయకులు, గ్రీన్ అంబాసిడర్ వర్కర్లు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు,చెత్త సేకరణ పనులు కాకుండా ఇతర పనులు కూడా చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ వర్కర్లకు దాదాపు 8 నెలలుగా జీతాలు చెల్లించకపోతే ఎలా వారి కుటుంబం బతకాలని ఏం తినాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని, యూనిఫాం, గుర్తింపు కార్డులు, పెరిగిన ధరలకు అను గుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పీరా నాయక్,బాల కృష్ణ నాయక్, అర్జున్ నాయక్,వక్కల నాయక్ పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య పులి మోహన్ అంత్యక్రియలు

- హాజరైన ఆర్.జె.వెంకటేష్,శ్రీరామ్ చినబాబు



విశాలాంధ్ర - మదనపల్లె : అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణ మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులిమోహన్ కు చివరిసారి కన్నీటి వీడ్కోలు ఇంటి వద్ద నుండి వందలాదిగా ఊరేగింపుగా రామాచార్లపల్లి వద్ద గల హిందూ స్మశాన వాటికలో సోమవారం సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అశ్రునయనాల మధ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు చివరి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ గుర్రప్ప నాయుడు,మాజీ శాసనసభ్యులు షాజహాన్ బాషా,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పూల మురళి,లారీ సుధా,ఎన్విఆర్ సూరి,ఏఎస్ ఆర్ రాజా,బోయపాటి కృష్ణమూర్తి కత్తి,లక్ష్మన్న తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. చివరిసారిగా ప్రజలు నివాళులర్పించి కన్నీటి పర్యంతంతో వీడ్కోలు పలికారు.తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోరని ప్రజలు అభిప్రాయపడ్డారు.

టీడీపీ ఎన్ఆర్ఐ యూఎస్ఏ కౌన్సిలర్ గా వేణుగోపాల్ రెడ్డి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ తరపున ఎన్ఆర్ఐ టిడిపి యూఎస్ఏ కౌన్సిలర్ గా తనను నియమించినట్లు చెంచు వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ టిడిపి యూఎస్ఏ కౌన్సిలర్ గా సెయింట్ లూయిస్ , మిస్సోరి రాష్ట్ర (యూఎస్ఏ) ఎక్సూటివ్ కమిటి కార్యవర్గం లో వైస్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తన నియామకానికి తోడ్పడిన పొలిటిబ్యూరో సభ్యులు,రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం,చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తన ఆశయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ లకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని, ఎన్ఆర్ఐ లు అందరూ టీడీపీ వైపే మొగ్గు చూపడం జరుగుతోందన్నారు. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ ప్రచార కార్యక్రమాలను అందరి దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యతగా పెట్టుకొని పార్టీ విజయానికి తోడ్పడతానని తెలియజేశారు.

ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడమే లక్ష్యం



స్పందన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: ఆపదలో ఉన్నటువంటి వారికి సహాయం చేయాలన్నదే నా లక్ష్యం అని స్పందన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హరిబాబు అన్నారు. సోమవారం రాజంపేట నుండి తిరుపతికి వెళ్లే మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి సకాలంలో వైద్య సేవలు అందేలా కృషి చేశారు. జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో స్పందన చారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందించడం హర్షణీమణి పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ట్రస్ట్ అంటే ఒక నమ్మకమని, ఆ నమ్మకాన్ని నిజం చేసేలా ట్రస్ట్ చైర్మన్ కృషి చేయడం జరుగుతుందన్నారు.సొంత వాళ్ళనే పరాయి వాళ్ళలా చూస్తున్న ఈ సమాజంలో, ఇలా విషయం తెలిసిన వెంటనే స్పందించే గుణం అలవర్చుకున్న ట్రస్ట్ చైర్మన్ నీరుగట్టి హరి బాబు కోరముట్ల హరి మరియు ట్రస్ట్ సభ్యులను మనస్ఫూరతిగా అభినందిచారు. స్పందన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర కమిటీ ఎన్నిక



విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం లోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయం నందు సోమవారం బీసీ సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర కమిటీనిఎన్నుకున్నారు.రాష్ట్ర యువజ న అధ్యక్షులు చల్లా నాని ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో బీసీ సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షు లుగా ఓర్సు వీర భాస్కర్ నియమితులయ్యారు . పాలినేని నరసింహులు, జయరాం కొంగ,రెబ్బా శ్రీనివాసులు, సాధినేని రమేష్ నాయుడు, చిన్నికోట్ల వెంకటరమణ,షేక్ బాబ్ జాన్,దండే మధుకర్, బత్తుల లక్ష్మీదేవిలకి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తా మన్నారు. తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమణ భూములను పేదలకు అందించాలి

విశాలాంధ్ర-నందలూరు: మండలం లోని టంగుటూరు, కుందా నెల్లూరు గ్రామాలలో సుమారు నూరు ఎకరాల భూమి ఆక్రమణకు గురైం దని, వాటిని స్వాధీనప రుచుకొని నిరుపేదలకు పంచాలని ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ భువన బోయిన లక్ష్మీనరసయ్య సోమవారం జిల్లా కలెక్టర్, రాజంపేట ఆర్‌డివో, నందలూరు తాహశీల్దారు వినతీ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుందా నెల్లూరు గ్రామానికి చెందిన సిద్ధవరం గోపీనాథ్ రెడ్డి టంగుటూరు రెవిన్యూ పొలంలో పలు సర్వే నెంబర్లకు సంబందించి 80 ఎకరాలు, కుందానెల్లూరు గ్రామంలో 20 ఎకరాలు మొత్తం సుమారు నూరు ఎకరాలు కబ్జా చేశాడని, ఆక్రమించినటువంటి ఈ ప్రభుత్వ భూమిని నిరుపేదలైన చింతకాయలపల్లి, కుందా నెల్లూరు, మదన మోహన్ పురం, కొత్త చాపలవారి పల్లి గ్రామాలలో భూమి లేనటువంటి నిరుపేద ప్రజలకు ఇవ్వవలసిందిగా కలెక్టరకి, రాజంపేట ఆర్డీవో మరియు నందలూరు తాహసీల్దారులకు వినతీ పత్రాలు యిచ్చినట్లు తెలిపారు. వెంటనే విచారణ జరిపించి వాటిని స్వాధీన పరుచుకొని నిరు పేదలకు యివ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అన్నం నాగేంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష చింతకాయల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ గంగి నాయుడు, మాజీ సర్పంచ్ భువన బోయిన పెంచలయ్య, చుక్క వెంకటేష్, చింత కాయల వెంకటరత్నం, చాపల రామచంద్రయ్య, చాపల వెంకట సుబ్బయ్య, పోలిశెట్టి నరసింహులు, తోకల వెంకటరమణ, కడప గంగయ్య, చింతకాయల సుబ్బన్న, టంగుటూరు గంగయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో

విశాలాంధ్ర-నందలూరు : ఇటీవల మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్‌కి తమ తల్లితో కలిసి ఓ విద్యార్థి ఫిర్యాదు చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనం నాసిరకంగా పెడుతున్నారని, కోడిగుడ్డు, చిక్కి పెట్టడం లేదని, వెంట్రు కలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారని, తమ స్నేహితులతో అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో మీ దగ్గరికి వచ్చామని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. వెంటనే స్పందించిన జడ్జ్ సంబంధిత అధికారులైన ఎంఈవో, ఎమ్మార్వో, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, ఏజెన్సీ నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. జడ్జ్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల తాహసీల్దార్ ఉదయ శంకర్ రాజు, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వీఆర్వో రాజులు పాఠశాలలోని భోజనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విలేకరులతో మాట్లాడుతూ పిల్లలకు వడ్డించే భోజనంతో పాటు చిక్కీలు తక్కువై ఏజన్సీ వారు ఇవ్వలేదని, దానితో విద్యార్థి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలకు భోజనం వడ్డించే మనిషి ప్రవర్తన బాగోలేదని, తమ ప్రవర్తన మార్చుకోకుంటే ఏజెన్సీని మార్చడం జరుగుతుందని హెచ్చరించినట్లు తెలిపారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా ఎస్.పి. వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ వి.బి. రాజ్ కమల్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి,. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల యొక్క ఫిర్యాదులపై పోలీస్ అధికారులు దృష్టి సారించి,వాటిని పరిష్కరించాలని,ఏ ఒక్క ఫిర్యాదు పెండింగ్ లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భార్యాభర్తల కేసులలో సత్వరమే స్పందించి, కౌన్సెలింగ్ నిర్వహించి, అన్ని విధాలా ప్రయత్నించి కుటుంబాన్ని చక్కదిద్దేలా వ్యవహరించాలని సూచించారు. చెడు వ్యస నాలకు బానిసై, వివాహేతర సంబంధాల కారణంగా అధిక కట్నం కోసం భార్యలను వేదిస్తున్న కేసులలో సత్వరమే స్పందించి, కౌన్సెలింగ్ నిర్వహించి, అన్ని విధాలా ప్రయ త్నించి కుటుంబాన్ని చక్కదిద్దేలా వ్యవహరించాలని సూచించారు. చట్ట పరిధిలోని సమ స్యలను పరిష్కరించడానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా వచ్చి ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో డయిల్ 100 కు సమాచారం చేరవేస్తే తప్పకుండా పోలీస్ శాఖ పరిష్కరిస్తుందని తెలియచేసారు. జిల్లా పోలీస్ కార్యా లయంలో జరిగిన స్పందన కార్యక్రమం లో "45" ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే పరిష్కరించాలని అదేశించారు

వేతనాలు మంజూరు చేయాలని పారిశుద్ధ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని సోమవారం పంచాయతీ కార్యా లయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ధర్నా కు కోడూరు పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హెమ్ రాజ్, వార్డు నెంబర్ పోతురాజు నవీన్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పంచాయతీ, డివిజన్ పంచాయతీ అధికారులు, స్థానిక పంచాయతీ సిబ్బందితో సమన్వయంతో చర్చించి వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు మంజూరు చేసి పారిశుద్ధ్య కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వేతనాలు మంజూరు చేయకుంటే వారి జీవనం ఎలా కొన సాగుతుందన్నారు. వేతనాలు రాక అనేక రకాలుగా ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి జయచంద్ర మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు మంజూరు చేయకుంటే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడ తామన్నారు. స్థానిక పారిశుద్ధ్య కార్మికుల చేతనే పనులు చేయిం చాలన్నారు. బయట నుంచి రప్పించి పనులు చేయించడం తగదన్నారు. ప్రధాన కార్యదర్శి ఎస్ చెన్నయ్య, అధ్యక్షురాలు కె.రాణెమ్మ ధర్నా లో పాల్గొన్నారు.

ఘనంగా దర్గాలో పవిత్ర జెండా ఉత్సవం

విశాలాంధ్ర - రామాపురం : పవిత్ర కార్తీక పౌర్ణమి దస్తగిరి నెల సందర్భంగా మండలంలోని నీలకంఠ రావుపేట దర్గాలో సోమవారం సాయంత్రం గార్మి పండగలో భాగంగా దస్తగిరిమాబు శుభహాన్ దర్బార్ షా అలీ బాబా పవిత్ర జెండా ఉత్సవం గంధోత్సవం ఘనంగా దర్బార్ భక్తులు నిర్వ హిం చారు. ఏటా ఈ జెండా ఉత్సవం ఎంతో చరిత్ర కలి గిన 700 సంవత్సరాల జూవి వృక్షం బాబా సమాధు లతోపాటు ఇక్కడ జెండా ఉత్సవం నిర్వహించడం ఆన వాయితీగా వస్తుందని వారు తెలిపారు. ఈ ఉత్సవానికి జిల్లాలోని పలు ప్రాంతాల దర్బార్ సాయి భక్తుల హాజరై పాల్గొనడం విశేషం.

క్యాన్సర్‌పై అవగాహన కరపత్రాలు పంపిణీ



విశాలాంధ్ర-నందలూరు: వాకర్స్ ఇంటర్నే షనల్ డిస్ట్రిక్ట్ 302-క్లబ్ నందలూ రు వారి ఆధ్వర్యంలో నేష నల్ క్యాన్సర్ అవేర్నెస్ దినోత్సవం సందర్భం గా సోమవారం వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ మన్నెం రామ మోహన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి గురించి ప్రజలకు జాగ్రత్తలు, సూచనలు, అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైల్వే అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయభాస్కరరావు విచ్చేసి క్యాన్సర్ లోని రకాలు, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, ముఖ్యంగా స్త్రీలకు పరీక్షలు ద్వారా గుర్తించి నివారణ కోసం పలు సూచనలు ఇచ్చారు. వాకర్స్ క్లబ్ వారు పలు సేవాకార్యక్రమాలతో పాటు ప్రజా రోగ్యాలకు సంబంధించిన అవగాహనా కార్యక్రమాలు కూడా చేపట్టటం మంచి పరిణామని, గతంలో కూడా క్రీడా మైదానాన్ని అభివృద్ధి పరచడానికి వారి పరిధిలో సొంత నిధులతో పనులు చేపట్టారని కొనియాడారు. స్థానికంగా వున్న మరి కొంతమంది ముందుకు వచ్చి క్రీడా మైదానం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి గురించి తెలిపే అవగాహనా కరపత్రాలను ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్యామనబోయిన గురు ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, వాకర్స్ క్లబ్ సెక్రటరీ మోడ పోతుల రాము, జంగం శెట్టి హరి, నడివీధి సుధాకర్, గొబ్బిళ్ళ మణి (అడ్వకేట్), మారయ్య, ఫైరోజ్ ఖాన్ లోడి, దివ్యాంగుల క్రికెట్ అసోసి యేషన్ సభ్యుడు శివకోటి, జంగం శెట్టి చంద్ర, గ్రీష్మంత్ రెడ్డి, బద్రి సూరి, మన్నెం చరణ్, నాయన పల్లి శంకర్, గంగయ్య, స్థానిక క్రీడాకార యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు: ఎమ్మెల్యే



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొ న్నారు. సోమవారం పెనగలూరు మండలంలోని అనంతంపల్లి గ్రామసచివాలయ పరిధిలో అనంతపల్లి, యాపాటివారిపల్లి, హరిజనవాడ, పేరంవారిపల్లి, హరిజనవాడ, వెంకటనారాయణవారిపల్లి, గ్రామాలలో కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో నగదును జమ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజాఆరోగ్యానికీ పెద్ద పీఠ వేశారన్నారు.ఏపి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నిరుద్యోగులకు యువకులకు నైపుణ్యతను పట్టి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాహశీల్దారు శ్రీధర్ రావు, ఎంపిడిఓ వరప్రసాద్, ఎస్ఐ చెన్నకేశవ, ఎమ్మెల్యే పిఏస్ ఎంసి కృష్ణయ్య, ఇఓపిఆర్డీ పద్మభూషణ్ రెడ్డి, వైసిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, కృష్ణయ్యనాయుడు, సానారెడ్డి, రవినాయుడు, హరీష్ నాయుడు, రెడ్డెయ్య నాయుడు, సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఐఆర్ఎస్ అధికారి రెడ్డిసత్యనారాయణ

విశాలాంధ్ర - సుండుపల్లె : సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాలలో ముంబాయి ఐఆర్ఎస్ కస్టమ్స్ అధికారి రెడ్డిసత్యనారాయణ గౌడ్ తన స్వగృహంలో పాల్గొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలోని రాయవరంలో వైస్ ఎంపీపీ కదిరిచెని రెడ్డమ్మ స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ పాల్గొని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కీర్తన గోల్డ్ లోన్ బ్యాంకు ప్రారంభం

విశాలాంధ్ర - సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తన గోల్డ్‌లోన్ బ్యాంక్ ను సోమవారం ఎస్సై రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అవసరాల నిమిత్తం బ్యాంకుకు వచ్చే ప్రజలతో సఖ్యతగా నడుచుకొని ప్రజల అవసరాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రవీణ్ కుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.